


# పల్లె చుట్టాలు

శివల జగన్నాధరావు

పరమేశానికి సీరియస్‌గా వుందిట!

పెలిగ్రాం ఇచ్చేడు వాళ్ళబ్బాయి' అంటూ చెప్పేడు సుబ్రమణ్యం, ఆఫీసు నించి వచ్చిన అరగంటకి తాపీగా వాలు కుర్చీలో కూర్చుని, కబుర్లు చెప్పటానికి దగ్గర చేరిన పెళ్ళాంతో.

భానుమతి మొహంలో ప్రసన్నత ఇట్టే ఆవిరయింది.

'...మీ అక్క మొగుడేనా? ఆ మధ్య ఏదో నలత చేసిందన్నారు గదూ?'

'అవును. అప్పుడు పదిహేను రోజుల్లోనే కోలుకున్నాడు. ఆ జబ్బే మళ్ళీ తిరగబెట్టిందిట...'

'రమ్మంటారా మిమ్మల్ని వున్న పళంగా?'

''స్టార్ట్ ఇమ్మీడియట్లీ' అంటే మరి అర్థమేమిటిట?'

భానుమతి అక్కడనించి విస విసా కిటికీ దగ్గరికి నడిచిపోయింది, చెంగు జాడించి, రైలాటలో కుర్రాళ్ళా ఆ చెంగు పట్టుకుని వెనకాలే వెళ్ళాడు సుబ్రమణ్యం. భానుమతి చెంగు ఒదలమని కసర్లేదుగాని కళ్ళెర్రజేసి చూసింది మొగుణ్ణి. అతగాడు హడిలిపోయేడు. పోడూ, మరి? అలా చూసిందంటే రాత్రి అన్నం పెట్టినపుడు మజ్జిగలో చెంబెడు నీళ్ళు ఒంపేస్తుంది! కూరలో డబ్బాడు కారం దిమ్మరిస్తుంది! ఇంకేం చెయ్యాలో అన్నీ చేసేస్తుంది. రాత్రి—శయ్యాగృహంలో—అనుగ్రహించనే అనుగ్రహించదని వేరే చెప్పక్కర్లేదు, వివరాల్తో. పెళ్ళికి ముందు సుబ్రమణ్యం ఏ ఆడదానికీ జడిసేవాడు కాదసలు. పెళ్ళయ్యేక ఈ ఆడదానికి జడిసస్తున్నాడు, పాపం!!

మెడకింద కితకితలు పెట్టి పెళ్ళాన్ని నవ్వించటానికి ప్రయత్నం చేశాడు. మూడ్ కొంచెం మారిందో లేక చక్కిలిగింతకి తట్టుకోలేకపోయిందోగాని, భానుమతి కొంచెం నవ్వింది. ధైర్యం చేశాడు భర్త.

'వెళ్ళకపోతే బావుండదేమో' అన్నాడు.

'నన్నిలా ఏడిపించకపోతే కూడా మీకు బావుండదేమో.'

నిజానికి భానుమతికి పెళ్ళికి ముందు వివరయినా, ఏ కారణం చేతనయినా ఏడిపిస్తే ఏడిపించి వుండొచ్చు గాని, పెళ్ళయ్యేక మాత్రం ఆవిడ ఒక్కనాడు ఏడవలేదు. ఇంకా — కొన్ని సందర్భాలలో మొగుణ్ణయినా ఏడిపించింది గాని, తను మాత్రం కంట తడి పెట్టలేదు. అయినా అలా అనటం ఆవిడకి మామూలు అయిపోయింది.

'భానూ! నిన్ను నేను ఏడిపిస్తున్నానా?'

'కాకపోతే మరేం చేస్తున్నారు? బ్లూ టెరీకాట్ చీరె కొనమంటే రెణ్ణెళ్ళనించి వెనకపాట పాడుతున్నారు. ఇప్పుడు మాత్రం నూర్రూపాయలు ఖర్చులు పట్టుకుని పరిగెడతానంటున్నారు. అంతే లెండి. నేను మీ వాళ్ళకంటే ఎప్పుడూ తక్కువదాన్నే మీ దృష్టిలో...'

'భానూ! భానూ! అలా అనేయటం నీకు భావ్యం కాదు. మా వాళ్ళకంటే నిన్ను ఎప్పుడు తక్కువగా చూచాను? బావకి చాలా సీరియస్‌గా వుంది గనక ఇప్పుడు వెళతానంటున్నాను గాని ఇదివరకిలా బయల్దేరానా? ఆ మధ్య బావకి వంట్లో బాగాలేకపోతే అక్క టెలిగ్రాం ఇస్తే విచారిస్తున్నానని హోదార్పు ఉత్తరమే రాసి పడేశాను. ఇప్పుడు కూడా వెళ్ళకపోతే...జన్మలో మళ్ళీ మా వాళ్ళ మొహాలు చూడాలా నేను?...'

భానుమతి ఏమా మాట్లాడ్లేదు.

సుబ్రమణ్యం కొంచెం నవ్వేడు. 'ఇదిగో! ఆ వూళ్ళో మన పని కూడా వుందిలే అసలు. మా నాన్న పొలం అమ్మిన తాలూకు డబ్బు మనకి కొంత ఇవ్వాలని చెప్పాను, జ్ఞాపకముందా? ఎన్ని ఉత్తరాలు రాసినా జవాబు లేదింతవరకు. కూతురి మొగుడికి వచ్చే ప్రాణం పోయే ప్రాణంగా వుంటే అక్కడికి వచ్చి వాలకుండా వుంటారా? నేనా పొలం విషయం సెటిల్ చేసుకురాకుండా వుంటానా?'

ఆ తర్వాత భానుమతి స్వయంగా సూట్‌కేసులో బట్టలవీ సర్ది, చేతికిస్తూ త్వరలో రావాలి...బాబిగాడి పుట్టిన్రోజు వచ్చే బుధవారం అన్న సంగతి మరవద్దు' అంది.

'ఎంత మాటెంత మాట! ఆ రోజుకి ముందే రానూ.'

రిక్షావాణ్ణి సూట్‌కేసు రిక్షాలో పెట్టమని పంపి, తలుపు చేరవేసి భానుమతికో ముద్దూ, చెరకటో బాబిగాడికో ముద్దూ ఇచ్చి కదలి వెళ్ళాడు సుబ్రమణ్యం.

రిక్షా సాగిపోయింది.

* * *

మీనాక్షక్కయ్య ఇల్లంతా ఇరువయి వులా చుట్టాల్తో తెగ హడావిడిగా వుంది. బరంపురంనించి మీనాక్షి బావగార్లు ఇద్దరు పెళ్ళాం పిల్లల్తో వచ్చేరు, తమ్ముడికి సీరియస్‌గా వుందన్న వైర్లు చూసుకుని. నిడదవోలునించి మీనాక్షి మరిది వచ్చేడు. కాకినాడనించి, బిక్కవోలు నించి ఆడపడుచులు ఇద్దరు పిల్లా జెల్లాతో సహా దిగేరు. ఇంకా మీనాక్షి తండ్రి వైకుంఠరామయ్యగారు రావాలి.

పరమేశానికి ఒకసారి వీపుమీద లేచిన వ్రణం ప్రాణం తీసినంత చేసినా, అప్పుడు డాక్టర్లు ఇచ్చిన ట్రీట్‌మెంటుకి క్రమక్రమంగా తశ్శాంతి కలిగింది. బాధతగ్గి, పుండు మానినట్టు కనిపించితే అంతా సంతోషించేరు. మీనాక్షి మొగుడికి ఆరోగ్యం బాగుంటే తిరపతికొండకి వస్తానని మొక్కుకొంది. అతని వంట్లో కులాస కనిపించగానే మొగుడూ, పిల్లల్తో తిరపతి వెళ్ళివచ్చేరు. సరిగ్గా నాలుగు నెలలు తిరక్కుండానే మొదట లేచిన చోటే వ్రణం లేచింది. ఈసారి బాధ ఉధృతమయింది. డాక్టర్లు సలహాతో హాస్పిటల్లో పరమేశాన్ని చేర్పించింది మీనాక్షి. చేర్చేముందు భయంతో కాళ్ళూ చేతులూ ఆడక బంధువులందరికీ టెలిగ్రాములు ఇచ్చింది. భర్తవైపు దాదాపు అంతా దిగినట్టే. తనవైపు తమ్ముడికీ, తండ్రికి రెండువాళ్ళకీ వైర్లిచ్చింది.

సుబ్రమణ్యం రిక్షాదిగి, సూట్‌కేసు పట్టుకుని ఇంట్లో కెళ్ళబోతూంటే, అరుగుమీదే ఆరేళ్ళ పిల్ల ఒకతె అతని పాంటు పట్టుకు నిలేసింది, 'పైసలియ్యి' అంటూ. ఆ పిల్లచేతిలో సగం తిని వదిలిన పిప్పరమెంటు బిళ్ళ బంకబంకగా అయి అదంతా అతని పాంటు కంటుకున్నది. ఎంత కోపమొచ్చినా సుబ్రమణ్యానికి నిగ్రహించుకోక తప్పిందికాదు. ఆ పిల్ల తన కూతురా? ఆ ఇల్లు తన ఇల్లా ఏమన్నానా? అంతలో ఆ పిల్ల తల్లి గబగబా వచ్చి 'వెధవ ముండకి

## పీళ్ళె చట్టాలు

బొత్తిగా కొత్తా, పాతా లేదు. కనబడ్డ వాళ్లందర్నీ డబ్బు లడగడమేనూ' అని వీపుమీద రెండు వేసి, తలెత్తి, 'మీరాండీ. ఎవరో అనుకున్నాను' అని కొంచెం సిగ్గుపడింది.

సుబ్రమణ్యం జ్ఞాపకం తెచ్చుకున్నాడు. మీనాక్షి అక్కయ్య పెళ్లిలో ఆవిణ్ణి చూశాడు. అక్కయ్యకి ఆడబడుచు అవుతుందావిడ. పేరు సుందరనీ, తనకంటే నాలుగైదేళ్లు పెద్దదనీ అప్పుడు అక్క చెప్పింది. ముచ్చటయిన కనుముక్కుతీరూ, పిరుదుల్ని దాటే వాల్జడా, పరువంతో పిటపిటలాడే ఒళ్లూ గల సుందరి ఆ పేరుకి తగిందేకాక, మగాళ్లని ఇట్టే ఆకర్షించడంలో నేర్పు గలదని సుబ్రమణ్యం పసిగట్టాడు. సుందరికి ఆడాళ్లకంటే మగాళ్లంటేనే ఎక్కువ ఇష్టమున్నట్టు కనిపించిందతనికి. ఇరవయ్యేళ్ల కుర్రాణ్ణయినా, నలభైయ్యేళ్ల నడిప్రాయం వాణ్ణయినా, అరవయ్యేళ్ల ముసలాణ్ణయినా సరే 'బావగారూ', 'ఇదిగోండి', 'యేవండోయ్' అని పిలుస్తుందే తప్ప మరో వరస కలపదని కూడా అతనికి అక్కయ్య పెళ్లి జరిగిన ఆ నాల్రోజుల్లోనూ బోధపడింది.

కొందరాడవాళ్లకి ఎక్కువమంది మగాళ్లని రాసుకు పూసుకు తిరగటం ఒక సరదా కాబోలనుకున్నాడతను. కొత్తగా తెల్సిన ఈ నిజానికి కాస్త విడ్డూరపడినా, సుందరి స్వభావం అతనికి సరదానే కలిగించింది. 'రంగూ, రూపం, వయసూ ఎలాంటివయితే నాకేం. అతగాడు మగాడయితే చాలు నాకు' అన్నట్టు కనిపించే సుందరితో సుబ్రమణ్యం ఆ నాల్రోజుల్లోనూ చనువుగానే సంచరించేడు. 'ఈవిణ్ణి పెళ్లి చేసేసుకుంటే బావుణ్ణ'ని అనుకున్నాడుగాని, ఆ అభిప్రాయాన్ని బరిపరచుకొందికీ, ఎవరితో చెప్పటానికి అతను సాహసించలేదు. ఎందుచేతంటే 'ఇంత బరితెగించిన ఆడదానితో కాపురం చెయ్యటం కష్టమని అతనికి తెలుసు. ఆ తర్వాత వాళ్లిద్దరూ అతి మామూలుగానే విడిపోయారు. 'మీరా!?' అన్నాడు సుబ్రమణ్యం ఈరోజు. ఇన్నాళ్లకి మళ్లీ ఆవిడ కనిపించగానే.

'నాపేరు మీరా కాదండీ. సుందరి' అని పగలబడి నవ్వింది సుందరి, ఏ పుస్తకంలోంచో తస్కరించిన ఆ జోక్కి తనే మురిసిపోతూ.


'ఈవిడేం మారలేద'నుకొని, చుట్టూ చూస్తూ 'ఈ అమ్మాయి మీ అమ్మాయా' అనడిగి లోపలికి వెళ్లాడు సుబ్రమణ్యం.

లోపల గది అతనూహించినట్టు లేదు. చిన్న క్లబ్బులా వుంది. లైబ్రరీలా వుంది. చేపల బజార్లా కూడా వుంది. ముగ్గురు మగాళ్లు చాపమీద కూర్చుని పేకాటాడుతున్నారు. ఉండుండి పగలబడి నవ్వుతున్నారు. అంతలో అతి సీరియస్‌గా మారిపోతున్నారు. లుంగీ కట్టుకుని, వొంటిమీద చొక్కాలేకుండా కూర్చున్న బట్టతలాయన జందెం సవరించుకొంటూ 'ఒరే అవతారం గ్లాసుడు మంచినీళ్లు పట్టుకురా' అని పెళ్లాన్నో, పిల్లనో గట్టిగా కేకేస్తున్నాడు.

వయసెక్కువైనా చిన్నదాన్లా కనబడ్డానికి తాపత్రయ పడుతున్నట్టు ముస్తాబైన ముప్పయ్యేళ్ల చిన్నదొకతె కిటికీలో కూర్చుని రెండు జెళ్లూ, రెండు కాళ్లూ వూపేస్తూ, 'వద్దంటే ముద్దిస్తా' నవల చదువుకొంటూంది. పదహారేళ్ల కుర్రాడు అక్కడే కుర్చీలో కూర్చొని వారపత్రిక చదువుతూ మధ్య మధ్య 'వద్దంటే ముద్దిస్తా' పుస్తకమ్మీద బొమ్మని కాంక్షగా చూస్తున్నాడు.

హాముల నలుగురు పిల్లలు కుస్తీపట్లు పడుతున్నారు. పేకాడుతున్నవాళ్లు వాళ్లని 'వూరుకోండర్రా మీ మొహాలీడ్వా' అని తిడుతున్నారేగాని లేచి, నాలుగు వేసి, వాళ్లల్లరి ఆపటానికి ప్రయత్నించటం లేదు.

తను ఒకచోటికి అనుకుని మరోచోటికి పొరబాటున రాలేదుగదా అనుకున్నాడు సుబ్రమణ్యం ఆ వాతావరణాన్ని చూస్తూ. అక్కయ్యేది? ఎక్కడా కాబడదేం? బావేడీ? కొంపలో ఎక్కడున్నాడు? పేకాడుతున్న వాళ్లలో



ఇక్కడెక్కడా లేవే! అసలు దాని ఏమైనా-అయిపోలేదుగదా, తానొచ్చే లోపున? అలా జరిగితే, వీళ్ళింత కులాసగా ఎలా వుంటారు?

వంటగదిలోంచి ఒక నడివయసావిడ వచ్చింది, మంచినీళ్ళ గ్లాసుతో. సుబ్రమణ్యాన్ని చూస్తూనే 'నువ్వటోయ్! ఇప్పుడే రైలు దిగేవా? రారా! లోపలికి.' అని పలకరించింది. ఆవిడ మీనాక్షి పెద్దబావగారి పెళ్ళాం. పేరు అరుంధతి. సుబ్రమణ్యం అడక్కుండానే అతని సందేహాల్ని ఆవిడ తీర్చేసింది. 'మీ బావ గార్ని ఆస్పత్రిలో మొన్నే చేర్చేరోయ్. చాలా ఎక్కువయి పోయిందిలే...రోజుల్లో మాట...మీ అక్కా అక్కడే వుంది. మేం మొన్నే వచ్చేం, మీ అక్కకి భోజనం ఆస్పత్రికే పంపుతున్నాం ... ఇదిగో! ఇందాకా మంచినీళ్ళడిగేరు... ఆఁ... మీ బాబు బావున్నాడా? మళ్ళీ నీళ్ళోసు కోలేదా మీ ఆవిడ? స్నానం చెయ్యి... ఏవిట్రా గుంటలూ ఆ అల్లరి? ఇదిగో ఎవడేనా వెళ్ళి రెండు కరివేపాకు రెమ్మలు పక్కవాళ్ళనడిగి పట్టండి ... అమ్మాయ్ ముత్యం...ఏవిటే ఆ చదువులు? గంటయి కందిపచ్చడి రుబ్బమని పోరెడుతున్నాను. వినిపించిందటే. వాళ్ళెవరికీ తీరికల్లేవు టమ్మా. నువ్విలా రా!...మీరు గుడ్డ కప్పుకోండి మణ్యం...నీళ్ళు తోడతాను. ఏవిటో ఎవరూ నామాట వినిపించుకు చావరండీ. నే నరవడమేగాని...'

పేకాటలోంచి ఒకాయన పెద్దగా ఆవలించి ఇవతలికి చూస్తూ 'మీరా, మణ్యంగారూ, ఎంతసేపయిందొచ్చి?' అనడిగాడు. సుబ్రమణ్యం జవాబు చెప్పి 'అయితే నేనాస్పటలికి వెళతానూ' అన్నాడు. అరుంధతి ఒప్పుకోలేదు. 'అంత దూరంనించి వచ్చేరు, అల్సిపోయి. స్నానం అదీ కానివ్వండి ఏం తొందర' అంది. స్నానం చేస్తున్నప్పుడు సుందరి సబ్బు పట్టుకువచ్చి ఇచ్చింది పోక అక్కడే తారట్లాట్టం సుబ్రమణ్యం గమనించక పోలేదు. కాఫీ తాగుతూ 'పెళ్లివారిలా ఇంతమందీ ఇక్కడే ముప్పట్లు చేస్తే అవతల హాస్పటల్లో వున్నవాళ్ళకి సదుపాయాలెవరు చూస్తున్నారూ? అసలు వీళ్లెందుకు వచ్చారో తెల్పా వీళ్ళకి' యికున్నాడు.

'ఇదిగో! ఇడ మా అమ్మాయి ముత్యం' అని అరుంధతి కూతుర్ని సుబ్రమణ్యానికి పరిచయం చేసింది. ఆ పిల్ల అమితంగా సిగ్గుపడుతూ నమస్కారం పెట్టింది. 'ఇదిగో! నేనూ, మా ఆయనా పెద్దగా చదువుకోకపోయినా దీనికెలా వచ్చిందో పుస్తకాలంటే మా చెడ్డ కుతి అనుకో' అంది అరుంధతి గొప్పగా. 'మీరు డిటెక్టివు నావల్సు చదువుతారాండీ?' అనడిగింది ముత్యం. సుబ్రమణ్యం లోనుంచి తరంగల్లా వచ్చే నవ్వాపుకొంటూ తల అడ్డంగా తిప్పాడు. అరుంధతి కాస్సేపైయేక వచ్చి, 'యావ ర్రోయ్! వంటయింది. ఆస్పత్రి కేరేజీ సద్దేశాను. ఎవళ్ళు అక్కడికి వెళతారో చెబితే వాళ్ళకి ముందు వడ్డించేస్తాను' అంది.

పేకాటయిపోయింది. ఇద్దరు మగాళ్ళు సిగిరెట్లు కాల్చుకుంటూ వీధరుగు మీది కెళ్ళిపోయేరు. ఒకాయన ఆ చాపమీదే తలకింద చెయ్యి పెట్టుకు పడుకున్నాడు. ఆవిడ అరడజను సార్లడిగింది ఇంట్లో అందర్నీ. పెద్దవాళ్లెవరూ మాట్లాడ లేదు. పిల్లల్ని దబాయించడిగితే 'ఇంతెండలో అంతదూరం ఎవరెళతార'ని ఒకరూ; 'సాయంత్రం [illegible] సినిమాకి [illegible] వెళతావని' ఒకడూ, 'పూర్ణించి వచ్చి నాయన ఎలాగూ ఆస్పత్రికేగదా వెళ్తున్నారు ఆయన చేతికిచ్చెయ్యి, కారేజీ' అని ఒకరూ మాట్లాడేరు. 'అయ్యో! బావుంద్రా మీ దారుణం. వస్తూనే ఆయనకే తగిలించమంటారా కారేజీ. ఇందరున్నారు, ఒక్కరు ఆపని పంచుకో లేరా?' అని వాపోయింది అరుంధతి.

సుబ్రమణ్యం అన్నంతింటూ వాళ్ళ గొడవంతా ఆలకించేడు. ఆదరాబాదరా తెమిలి చెప్పుల్లో కాళ్ళుపెట్టేశాడు. 'ఇదిగోండీ, మణ్యం. ఇదీ వీళ్ళవరస... ఏపూట కాపూట చాకిరీ చేసుకోవటమూ, వీళ్ళని బతిమాలి బతిమాలి ప్రాణం కడంటటమూనూ. పోనీ వంట మీరే పంచుకోండి. ఆ కేరేజీ నేనే పట్టుకు పోతానంటే దానికీ మొగ్గరు. ఆ విశాలమ్మగారేమో హాస్పటల్లో వెళ్ళి మహారాణిలా కూర్చుంటుంది. ఏమైనా అంటే మీనాక్షికి సాయం వున్నానంటుంది.'

'ఆవిడెవరు?' అడిగాడు సుబ్రమణ్యం.

'మీ అక్కకి ఆడబడుచు'

'మరి నే వెళతాను' అని గబగబా, 'ఇదిగో...యావండోయ్' అని అరుంధతి

కూరలూ గుణాలూ :

## తియ్యగుమ్మడికాయ

తియ్యగుమ్మడికాయ కూర మధురంగా వుంటుంది. దేహపుష్టి, వీర్యపుష్టి, బలము నిస్తుంది. మేహశాంతి చేస్తుంది. పైత్యం, మూలవ్యాధి, దాహం, తాపం, కడుపుబ్బు వీనిని ఉపశమింపజేయడానికి తోడ్పడుతుంది.

ఇది శరీరంలో దుష్టరక్తాన్ని పుట్టిస్తుంది. ఆలస్యంగా జీర్ణమవుతుంది. వాతం చేస్తుంది. లేత గుమ్మడికాయ కూర మిక్కిలి వాతాన్ని, రక్తపైత్యాన్ని, అగ్నిమాంద్యాన్ని కలుగజేస్తుంది.

బలహీనులు, జబ్బుపడి లేచినవారు, రోగులు దీనిని తినకూడదు: అట్టివారికి ఇది మిక్కిలి అపథ్యమయినది.

గుమ్మడి కొనలయందుగల లేత ఆకులకూర ఆమదోషం, వాతం, ఉబ్బు, గుల్మం, విదాహం వీనిని అణచును. జఠరదీప్తి నిస్తుంది. గుమ్మిడి పువ్వులకూర పైత్యాన్ని హరిస్తుంది. దీని దుర్గుణాలకు విరుగుళ్లు :— 1. శొ౦ఠి, 2. ఉష్ణౌషధములు, 3. పొంగించిన కానుగ విత్తులరసం లేక కానుగవేరు రసం.

సేకరణ:—అకుండి రానారాయణమూర్తి

# వీళ్ళే చుట్టాలు

కారేజి అతన్నైనా పట్టుకెళ్తాడని కేకేస్తే వినిపించుకోకుండా రోడ్డుమీదికి పరిగెత్తాడు సుబ్రమణ్యం.

ఈ హాస్పటలు అతనికి తెలియనిది కాదు. పెళ్ళికిముందు అక్కయ్యగారింటికి వచ్చినపుడు అక్కయ్య పిల్లలికి వాళ్ళల్లో బావుండకపోతే ఇక్కడికి వాళ్ళని పట్టుకు వచ్చేవాడు. అరుంధతి చెప్పిన ఆనవాళ్ళు పట్టుకుని వార్డులోకి అడుగుపెట్టాడు. వార్డంతా పేషెంట్ల మూల్గులతో, ఆయాల ఈసడింపులతో, వార్డుబోయ్‌ల కసుర్లతో, నర్సమ్మల చమత్కారాలతో, కుర్రడాక్టర్ల ఛలోక్తులతో, పెద్ద డాక్టర్ల అదలింపులతో గోలగా, అలజడిగా, సందడిగా, చురుకుగా, హడావిడిగా వుంది.

ఓ పేషెంటు మూల్గుతూ ఏదో చెబుతూంటే వినిపించుకోక కిటికీలోంచి రోడ్డుమీదికి చూస్తూ, దగ్గర దగ్గగా అనుకుని హస్కు కొడుతున్న కుర్ర డాక్టరూ పెద్ద పులిలాగా గాండ్రుమని పిలికేక పెట్టగానే హడిలిపోయి, విడిపోయి, అటు పరిగెత్తారు. పరమేశం మంచం చుట్టూ స్క్రీన్ అమర్చబడి వుంది. అక్కడ పెద్దడాక్టరు మంచుని మరో ఇద్దరు డాక్టర్లతో ఏదో చెబుతున్నాడు. ఇవతల స్తంభం దగ్గర మీనాక్షి అక్కయ్యా, మరో ఆవిడా నుంచున్నారు. అదిగో ఆవిడే ఇందాక అరుంధతి చెప్పిన విశాలమ్మయుంటుంది అనుకున్నాడు సుబ్రమణ్యం.

తమ్ముణ్ణి చూస్తూనే మీనాక్షి కళ్ళ నీళ్ళు పెట్టుకుంది.

'వచ్చేవురా తమ్ముడూ ... మీ బావని చూడరా ఎలా అయిపోయేరో నా తలరాత బాగో లేదురా, మణ్యం, నాకు మంచి రోజులయి పోయాయి. ఈ మాయదారి రోగం ఈయనకే రావాలా?'

సుబ్రమణ్యం చుట్టూ చూసేడు. రహదారి మార్గంలా ప్రక్కనించి నడిచి పోయే మనుషులతో నిండివున్న ఆ వ్యూలంలో, ఇంట్లోలాగా అక్కయ్య గట్టిగా మాట్లాడేస్తూ ఏడ్వటం అతనికి ఇబ్బందిగా అనిపించింది. 'వూరుకో అక్కయ్యా వూరుకో' అన్నాడు.

మీనాక్షి వూరుకోలేదు.

'గతసారి వీపుమీద అదిలేచి మేమంతా తలక్రిందులయితే నీకు వైరు ఇచ్చేను జ్ఞాపకముందా? అప్పుడాయనా మేమూ కష్టపడినా బాధ సర్దుకొంది. మళ్ళీ మామూలు మనిషయ్యేరని ఎంతో సంతోషించేము. ఇంతలోనే మళ్ళీ అది ముమ్మర్ని ముంచుతుందని అనుకోలేదు. డాక్టర్లే పెదవి విరిచేస్తున్నార్రా తమ్ముడూ...'

తమ్ముడి చేతులుపట్టుకుని జలజలా కన్నీరు కార్చింది మీనాక్షి.

సుబ్రమణ్యం తల్లాంచుకున్నాడు. ఇద్దరి శరీరాల్లోనూ ప్రవహిస్తున్న ఒకే రక్తం అలజడిగా ఘోషించింది. అక్కయ్య వచ్చని ముఖాన ఆ పెద్ద కుంకుమబొట్టు ఇక కనిపించదు అనుకుంటే సుబ్రమణ్యం మనసంతా ఏదోలా అయిపోతూంది.


జీవితం మనిషి సృష్టించిన కథ కాదు. కొన్ని, పచ్చినిజాల్తో నిండి మనిషిని ఎప్పుడూ వెన్నుపోట్లు పొడుస్తూనే వుంటుందది! బలవంతుడూ, ధైర్యవంతుడూ, డబ్బున్నవాడూ, పేరుప్రతిష్ఠలతో పెద్దగా బతికినవాడుకూడా మనిషే గనక ఈ అటుపోట్లకి జీవితంలో ఎప్పుడో అప్పుడు తలొగ్గక తప్పదు.

మరణం ప్రతి జీవికీ తప్పదని అందరికీ తెలును. అది చెప్పి చెయ్యకుండా వస్తే ఆ పరిస్థితి వేరు. 'ఇదిగో, ఇన్నాళ్ళలోనే వుంది, ఆయువు ముగియటానికి' అని తెలిస్తేనే వస్తుంది చికాకంతా. ఈ కేన్సరు ఒకటి వచ్చి ఈ విషమస్థితిని తెచ్చిపెట్టింది.

పరమేశం గుండె విషయంలోనూ, ఒంటి విషయంలోనూ చిన్నతనం నించి దార్ఢ్యమైన వాడనే పేరు పొందాడు. అలాంటివాడికి ఈ రోగం రావటం బంధువులందరికీ విస్మయం కలిగించింది. సరదాకికూడా అతని జీవితంలో అతను ఒక్కనాడు ఒక్క సిగరెట్టయినా ముట్టి ఎరగడు. వ్యసనాలని చెప్పబడే వాటికి ఆమడ దూరాన వుండే పరమేశం, తనంత ఆరోగ్యవంతుడు లేడని ఎప్పుడూ గర్వించే పరమేశం ఈ రోజు మృత్యువు సన్నిధిలో గిలగిల కొట్టుకుంటూ, భీరువైపోయి పెళ్ళాన్ని పిల్లల్ని తల్చుకుని ఆవురుమంటున్నాడు.

ఏదో చెబుతూనే మీనాక్షి గొల్లుమంది.

వూరుకో అక్కయ్యా. వూరుకో అన్నాడు సుబ్రమణ్యం వార్డంతా కలయ చూస్తూ. మీనాక్షి వూరుకోలేదు,



'ఏమిటో, ఎవ్వరూ దగ్గర లేకపోయేసరికి కాళ్ళూ, చేతులూ ఆడలేదురా. అందరికీ వైర్లు కొట్టేశాను. మీ ఆవిడేం అనుకో లేదుగద? ఇదిగో మీరంతా కులాసాగా వున్నారా? బాబు? ఏమిటో ఈ రోగాలు! నీ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకో ఒరేయి. అవెధవ సిగరెట్లు మానేద్దూ...'

సుబ్రమణ్యం నవ్వేడు, వార్డులో ఎవరికీ తన నవ్వు వినపడకుండా జాగ్రత్త పడుతూ. విశాలమ్మ అతణ్ణి ఎగాదిగా చూస్తూ 'మీరు స్టేషన్నించి ఇంటికి వెళ్ళి వస్తున్నారా?' అంది. తలూపేడు.

'ఇవాళిప్పటివరకు భోజనం పంపలేదు ఇంటినించి' అందావిడ మీనాక్షితో.

డాక్టర్లు వెళ్ళిపోయాక సుబ్రమణ్యం బావ మంచం దగ్గరికి వెళ్ళాడు. పరమేశం ఒంటిమీద తెలివి లేకుండా పడి వున్నాడు. ఎప్పుడో తెలివొస్తే ఏదో ఇంత గొంతులో పోస్తున్నారు. ఆరిపోతూన్న ఆ దీపాన్ని కొంతసేపు చూసి, అక్కయ్యకి చెప్పి, అక్కడనించి బయల్దేరాడు. వారు మెట్లు దిగుతూంటే, మెట్లెక్కుతూ అరుంధతి మొగుడు కారేజీతో ఎదురయ్యాడు. ఆయన మొహం బీట్‌రూట్ దుంపలా వుంది!

'మీరా? వచ్చేస్తున్నారా?' అని అడిగి, హూశారాండీ. గుంటలయితే ఏదో చిన్న వెధవలు హాస్పటలంటే ఇష్టం లేక సాకులు చెబుతున్నారనుకోవచ్చు. పెద్దాళ్ళకేమైందీ? మా తోడల్లుడికేం రోగం చెప్పండి. పేకాడి, పీటకోడు దిమ్మలా పడుంటాడు ఇక్కడికెందుకొచ్చినట్టు? పడుకోటానికా?'

సుబ్రమణ్యం నేలమాపులు చూడలేగాడు.

'అసలింతకీ మా ఆవిణ్ణి అనల్లేండి. ఎక్కడికెళ్ళినా చాకిరీ నెత్తికి రాసుకొచ్చుంటుంది. దాన్ని ఇక్కడికి వచ్చి కూచోమంటాము. అప్పుడు వాళ్ళే చేసుకుంటారు చాకిరీ. నాకూ పదిరోజులే శెలవుంది లెండి. ఆ తర్వాత మా ఖర్మాన మేం పోతాం. అది కాస్తా గొడ్డులా చాకిరీ చేసి మంచానపడితే నాకెవరు రేపు గొంతులో నీళ్ళు పోస్తారు? మా ఇంటికెవరొస్తారు?'

సుబ్రమణ్యం ఇంటికి వెళ్ళేసరికి వాతావరణం ఉదయం కంటే కొంత ప్రశాంతంగానే వుంది. సావిట్లో అరుంధతి మొగుడి తోడల్లుడు ఆయన చెప్పినట్టే పీటకోడు దిమ్మలా పడుకున్నాడు! తక్కిన మగాళ్ళు ఎక్కడికో బయల్దేరార్ట. పిల్లలు పెరట్లో కర్రలూ కంపలూ పట్టుకుని యుద్ధాలు చేస్తున్నారు. అరుంధతి వంటగదికీ సావిడికీ నడుమ చాపేసుక్కు పడుకుంది. ముత్యం ఈజీచైరులో కాళ్ళూపుతూ 'కిల్లాడి దొంగ'లో లీనమైపోయి వుంది. సుబ్రమణ్యం చొక్కా పాంటూ విప్పి లుంగీతో, వీధరుగుమీద వో మంచం వుంటే వాల్చుకూచున్నాడు. అక్కడ నీడగా, కొంత చల్లగా వుంది. సుందరి వచ్చి 'ఎలా వుంది అన్నయ్యకి?' అని అడిగింది.

'అన్‌కాంషస్‌గా పడి వున్నాడు' అని చెప్పాడు సుబ్రమణ్యం. ఎండలో వచ్చాడేమో గొంతు ఆర్చుకు పోతూంది. 'మంచినీళ్ళిస్తారా?' అన్నాడు.

మంచినీళ్ళు తెచ్చి గ్లాసందిస్తూంటే చెయ్యి తగిలి, వాణికి, తొణికి, కొద్దిగా నీళ్ళు మీద పడినాయి. 'మీ ఆయనెక్కడా కనిపించరేం?' అడిగాడు సుబ్రమణ్యం నవ్వుతూ.

'ఆయనీ వూరు రావాలేగాని ఇక్కడ లక్ష వ్యాపకాలండీ ఆయనకి. స్నానంచేసి వెళ్ళిపోయారు. రాత్రికే వస్తానని చెప్పారు.'


'పాపేది? ఆడుకొంటూందా పెరట్లో? ఒక్కతేనా పాప?'

'ఆఁ...అదే. పిలవనా? ఒద్దు లెండి. దానికి డబ్బుల ఖర్చుం పట్టుకొంది. మనిషిని చూస్తే పైసడుగుతుంది.'

ఇద్దరూ నవ్వుకున్నారు.

సుందరి పేక తీసుకువచ్చి మంచం మీద కూర్చుంది. సుబ్రమణ్యంలోని మగతనం కొంచెం జంకింది అది ఎవరయినా చూస్తారేమోనన్న బెదురు. చూస్తే బాగుండదని జంకు! వద్దని వారించబోయాడు గాని సుందరి పూర్వ పరిచయాన్ని గుర్తుకు తెస్తూన్నట్టు కన్ను మలిపి కొంటెగా నవ్వగానే సమ్మోహితుడయి ఆవిణ్ణి తాకుతూ కూర్చుని, ఇద్దరూ పేకాట ఆరంభించారు. వాళ్ళాట సాయంత్రందాకా సాగింది.

నాలుగున్నరకి హాస్పటల్‌నించి విశాలమ్మ వచ్చింది, అరుంధతి మొగుడితో కలిసి. ఆవిడ రాత్రి భోంచేసి మళ్ళీ హాస్పటల్‌కి వెళ్ళిపోతుందిట. మళ్ళీ మర్నాడు సాయంత్రమే రావటం. ఇలా తమ సుఖం విస్మరించకుండా ఏ చోటుకి ఎలాంటి పరిస్థితుల్లో వెళ్ళినా దినచర్యని ఒక క్రమపద్ధతిలో పెట్టుకొంటారు కొంతమంది. ఎవరేమనుకున్నా వాళ్ళకి పట్టదు



# వీళ్ళే చుట్టాలు

[illegible] కందకుండా వుండటమే కావల్సింది అనుకున్నాడు సుబ్రమణ్యం.

ఊళ్లో ఎవరో తెల్సిన వాళ్లింటికి పెళ్లి పిల్చింది కళ్యాణి అని ఒకావిడ. అత్యాధునికంగా వుందావిడ వేషం. సాయంత్రము అవనిచ్చి ఆడాళ్ళు జుత్తులు విప్పుకుని ముస్తాబులు మొదలుపెట్టారు.

'అదిగో...ఇక్కడ ముచ్చిన వుండాలి. తిత్రా ?'

'పౌడరిలా చేతిలో వెయ్యండక్కయ్యగారూ.'

'ఈ జాకెట్టు ఈ చీర మీదికి నప్పుతుందంటారా?'

'అబ్బబ్బ! తిలకం ఎక్కడ తగలేసేరో, పిల్ల వెధవలు!'

'ఇదేం కొంపో! బొట్టు కట్టుకుందామంటే ఇంత పిసరు మరుగు లేదు గదా. ఎక్కడికక్కడ ఈ మగాళ్లోరూ...'

ముస్తాబులు ముగిసేసరికి గంట పట్టింది, టైము. సినిమాకా? షికారుకా! వీళ్ల హడావిడి అనుకున్నాడు సుబ్రమణ్యం. వాళ్లంతా రెండు బాచిలుగా విడిపోయ్యారు. ఒకబాచి హాస్పటల్‌కి వెళుతుందిట. పేషెంటుని మొదట చూచి, తర్వాత హాస్పటల్లో వార్డులన్నీ చూపిస్తార్ట వాళ్లు. రెండో బాచి బీచికిట! ప్రయాణం! సుందరి నీలం రంగు వైలెక్సు చీరెలో ఒయ్యారాలు పోతూ వచ్చి, 'లీలాలో మాంచి ఇంగ్లీషు పిక్చరొచ్చిందిట. వెళదాం రండి' అంది.

'అందులో ముద్దులుంటాయి, అవి నాకొద్దు' అన్నాడు సుబ్రమణ్యం నవ్వుతూ.

'నాక్కావాలి. రండి. నయించకపోతే కళ్లుమూసుక్కూచోండి.'


'మీ ఆడాళ్లంతా వెళుతున్నారెటో. వాళ్లంబడి మిమ్మల్ని రమ్మన్లేదా?'

'వాళ్లు పిక్చరుకి వెళ్లర్ట. ఇంతకీ మీరొస్తారా, రారా?'

మళ్లీ అదే చూపు ... చలించిపోయి మేనక వెంట విశ్వామిత్రుళ్లా వరిగెత్తాడు. రాత్రి ఇంటికి వచ్చేసరికి, సుందరి మొగుడు అప్పటికే ఇల్లుచేరి పడుకున్నాడు. సుందరి కూతుర్ని బీచికి వెళ్లిన వాళ్లతో పంపేసింది. తల్లి పూసక్కర్లేనట్టు ఆ పిల్ల వాళ్లతో వెళ్లిపోయింది. బట్టలు మార్చుకొంటుంటే ఇస్తరాడాళ్లు ఏదో మెల్లిగా సణుక్కోడం వినిపించింది సుబ్రమణ్యానికి. 'అసలా మొగుడికి బుద్ధుంటే దానాటలిలా సాగేవి కావు' అనుకుంటున్నారు వాళ్లు!

ఉదయం తొమ్మిది పది మధ్య రిక్షా దిగేడు మీనాక్షి, సుబ్రమణ్యాల తండ్రి వైకుంఠ రామయ్యగారు. ఆయన్ని కొడుకు హాస్పటల్‌కి తీసికెళ్లాడు. తండ్రిని చూస్తూనే మీనాక్షి బావురుమంది. ముసలాయన చొక్కాతో కళ్లొత్తుకుని 'నిక్షేపంలాంటి సంసారం. నీకెలాంటి చెడురోజులొచ్చేయ్ తల్లీ' అని వాపోయాడు. ఆయనకి ఇద్దరు కొడుకులూ, ఒక కూతురూ సంతానం. పెద్దవాడు సుబ్రమణ్యం ఎమ్మెస్సీపాసయి లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. అతనికి నాల్గేళ్ల క్రితం పెళ్లయింది. రెండో కొడుకు సుబ్రమణ్యం కన్నా ఆరేళ్లు చిన్న. హైస్కూలు చదువు చదువుతూండగా వోనాడు తలకి దెబ్బ తగిలి మతిస్థిరం తప్పింది. మీనాక్షి వీళ్లిద్దరికన్నా పెద్దది. కూతురిపెళ్లి వైకుంఠరామయ్యగారు చాలా వైభవంగా చేశారు. పాతికెకరాల పొలం వుంటే అందులో కొంత అమ్మేసాడు మీనాక్షి పెళ్లి ఖర్చులకోసం. అప్పుడే ఒకసారి సుబ్రమణ్యం పేచీ పెట్టాడు. తనకేం మిగల్చకుండా ఆస్తి అంతా అల్లుడికి ధారపోస్తున్నారని. వైకుంఠ రామయ్యగారు పెద్దకొడుకుని నోరుమూసుకోమన్నారు. కూతురి విషయంలో ఎవరేం అడ్డుతగిలినా ఆయనకి కోపం వచ్చేస్తుంది. ఖర్చు బోలెడయితే అయిందిగాని ఉత్తముడు భర్తగా దొరికాడు కూతురికని సంతోషించేరు. లక్షణమైన సంసారం. విధినిక్షేపాలు పిల్లలు, అనుకొంటుంటే ఈ పిడుగుపాటు వచ్చి పడింది. తల్చుకొంటుంటే ముసలాయన గుండె చెరువయిపోతూంది! కూతురిచ్చిన వైరు చూచుకుని వెంబేలెత్తిపోయి పెట్టెబేడా పట్టుకుని ప్రయాణమయ్యాడు.

డాక్టర్ని బతిమలాడాడాయన, యెంత డబ్బయినా సరే ఖర్చు పెడతాను, తగ్గేట్టు చెయ్యమని. ముసలాయన తిరుతెప్పులు చూస్తే సుబ్రమణ్యానికి ఆ నిమిషంలో ఆ మిగతా పొలంకూడా ఆయనమ్మేయగలడని పించింది. వెన్ను చరుచుకున్నాడతగాడు. పరమేశానికి వుద్యోగం మంచిదే. సంసారానికి పోను కొద్దో గొప్పో అతను వెనకవెయ్యక పోలేదుగాని ఈమధ్య కొన్ని నెలలయి ఆరోగ్యం క్షీణించటాన మందులకీ, డాక్టర్లకీ ఆ డబ్బు కాస్తా హరించుకు పోయింది. వున్నది అయిపోగా అప్పులు కూడా చేశారు. పరమేశానికి తల్లిదండ్రులేర్లేరు. వాళ్లతరఫున ఆస్తిపాస్తులుకూడా ఏం లేవు. అడపా తడపా వైకుంఠ రామయ్యగారు అల్లుణ్ణి ఆదుకున్నా ఆరోగ తీవ్రతలో, డబ్బు మంచినీళ్లలా ప్రవహించే ఆ ఉరవడిలో ఆయన సాయం ఏమూలకి? పరమేశానికి వచ్చిన జబ్బు తగ్గేది కాదని వెల్లడి అవటంతో అప్పులుకూడా ఆచుట్టు ప్రక్కల ఎవ్వరూ ఇవ్వటం మానేశారు. ఇచ్చినవి



విలా రాజబట్టుకోటమా అన్న ఆత్రంలో వాళ్ళున్నారు. ఇది ఆ ఇంటి పరిస్థితి. సుబ్రమణ్యం మనస్థితికూడా యేం బాగో లేదు.

ఇంటికి వెళ్ళేసరికి, బయట కెళ్ళే వాళ్ళూ, అట్నించి వచ్చేవాళ్ళూ వాళ్ళ కబుర్లూ, కేకలూ, పిల్లల అల్లరితో నానా గందరగోళంగా వుంది ఇల్లు. సుబ్రమణ్యానికి వళ్ళు మండిపోతూంది. అక్కయ్యకి బుద్ధి లేదు. డబ్బు లేదు. జరుగుబడి లేదంటూ ఎందుకు వీళ్ళందర్నీ పిల్చి నెత్తి కెక్కించుకుంది? 'బజారుకి వెళ్ళాలి, కూరలకి రూపాయి వుంటే ఇమ్మంది అమ్మ' అంటూ వచ్చేడు వో కుర్రాడు. సుబ్రమణ్యం తిక్కరేగినట్టు వాణ్ణి ఒక్క కసురు కసిరి, ఆ కోపంలో ఏదేదో అనేశాడు. ఆ కుర్రాడు వెళ్ళి వాళ్ళమ్మతో ఏం చెప్పాడో ఆ వార్తలా పాకిందోగాని వున్నట్టుండి వాతావరణంలో మార్పు వచ్చేసింది. నవ్వులూ, కేకలూ సర్దుకున్నాయి. పిల్లలు అల్లరి పెడితే మునుపట్లా పెద్దవాళ్ళు వాళ్ళను వుపేక్షించి వదిలేయటం లేదు. ధబ్బు ధబ్బుమని బాది వాళ్ళనోళ్ళు మూతలు పెడుతున్నారు. అస్తమానం ఎవరో ఒకరువచ్చి వరండాలో వాలుకుర్చీ వేసుక్కూచున్న సుబ్రమణ్యాన్నిజూలో జంతువుని చూసినట్టు విచిత్రంగా, కుతూహలంగా చూసి వెళ్ళిపోతున్నారు.

మర్నాడు —

'వైరు చూసుకుని వున్నపళంగా పరిగెత్తుకొచ్చేను; పైసా వట్టాకుండా. ఒక్కసారి వూరెళ్ళి వస్తాను.' అన్నారు వైకుంఠ రామయ్యగారు, కొడుకుతో.

'డబ్బు పట్టుకు వస్తారా?' అని అడిగేడు సుబ్రమణ్యం.

'తేవద్దూ మరీ...పరిస్థితి ఇట్లా వుంది. ఖర్చులు బోలెదున్నాయి'

పొలంవూసు ఎత్తాడు సుబ్రమణ్యం. డబ్బు ఎక్కణ్ణించి తెచ్చుకున్నా తన కక్కర్లేదుగాని ఆ పొలం ఏం చెయ్యటానికి వీల్లేదన్నాడు. అదమ్మితే ఆ డబ్బు తనకే చెందుతుందన్నాడు.

'చదువుకున్న వాడివి. బోల్డుమంది కుర్రాళ్ళకి పాఠాలు చెబుతున్నవాడివి. పరిస్థితి చూస్తూ ఇట్లా మాట్లాడట్టం ఏం బాగోలేదురా...' అన్నారు వైకుంఠ రామయ్యగారు.

'ఇంతకు మునుపు ఈ విషయం కదిపితే ఇట్లాగే మాట్లాడారు. ఆ తర్వాత ఎన్ని వుత్తరాలు రాసినా వూరుకున్నారు... నాకూ సంసారం పిల్లలూ వున్నారు. నాకూ ఖర్చులుంటాయి. ఇది మీరు ఆలోచించాలి...'

'ఒరే మణ్యం...నీకేంరా మగడివి. ఎమ్మెస్సీదాకా చెప్పించి నీకో ఆధారం కల్పించానా? మీ అక్కకేం వుందిరా. రేపు అతగాడేదేనా అయితే దానికేది దారి? నా దగ్గరేగదా పెట్టుకోవాలి దాన్నీ, పిల్లల్నీను. అవతల నీ తమ్ముణ్ణి చూస్తే ఇంకా అధ్వాన్నం. మతి స్థిరంలేనివాడేలా బ్రతుకుతాడు? వాడి పేర్న నాలుగు రాళ్ళన్నా వుంచకపోతే వాడి బతుకెలా వెళుతుంది?'

'అయితే ఆ పొలం తాలూకు డబ్బు పైసా నాకు ముట్టదంటారు. అవునా?'

సుబ్రమణ్యం కేకలు విని ఇంట్లో వున్నవాళ్ళంతా ఆ గదివేపు రావటం మొదలెట్టారు.

'నువ్వు బొత్తిగా స్వార్థపరుడివి అయిపోయావు. ధర్మం కర్మం ఆలోచించక మాట్లాడుతున్నావు. నిజానికి ఇలాంటి పరిస్థితిలో ఇంటి పూచీ కొంత నువ్వు వహించాల్సింది! ఇంటికి పెద్ద కొడుకువి! బాగా గడిస్తున్నవాడివి! వుపకారం ఏం లేకపోగా తమ్ముడికీ, అక్కకీ అన్యాయం చేసయినా వున్నదేదో వూడ్చి నీకు పెట్టేయమంటున్నావు బాగుందిరా అబ్బీ, బాగుంది. నిన్ను చదివించటం అసలు నా పొరబాటయింది. చదువు సంస్కారం నేర్పుతుందనుకున్నాను. స్వార్థం మప్పుతుందనుకోలేదు.'

'అయినవాళ్ళ కవసరాలకి కావాలంటే పైసా పుట్టదు. ఇష్టమైతే ఎక్కడెక్కడి వాళ్ళనీ లెచ్చి పీకెలకెక్కించుకు పోషించటానికిమాత్రం డబ్బు వచ్చి పడుతుంది...'

'నువ్వంటున్న దేమిటో నా కర్థం గావటం లేదు' అన్నారు వైకుంఠ రామయ్యగారు.

'మీ తీరుతెన్నులేమిటో నాకూ బోధపట్టంలేదు. డబ్బుకి కటకట లాడుతున్నామంటున్న అక్కయ్య ఇల్లేనేమిటి ఇది? ఎందుకు ఇంతమందిని రావించి తందనాలాడిస్తున్నట్టు?'

'ఒరేయ్! వూరుకో! వూరుకో! వాళ్ళు వింటే బావుండదు.'

'ఏం, ఎందుకు బావుండదు? ఏం చేస్తారేమిటి నన్నంతా...' శివమెత్తినవాడిలా చిందులు తొక్కాడు సుబ్రమణ్యం.

ఈ జగడం అయిన మరో గంటనించి వచ్చిన చుట్టాలంతా ఒకళ్ళూ ఒకళ్ళూ పెట్టెలూ, బెడ్డింగులూ సర్దుకోడం ఆరంభించేరు. ఇరవైనాలుగ్గంటలు తిరక్కుండా ఎక్కడివాళ్ళక్కడికి ప్రయాణమైపోయేరు.

తండ్రితో హోరాహోరీ పోట్లాడి, నెగ్గలేక, వచ్చినపని అవలేదన్న వుక్రోషంతో, వచ్చిన చుట్టాల నందర్నీ వెళ్ళగొట్టించి మరీ బయల్దేరేడు సుబ్రమణ్యం.

'మర్రెండు రోజాలుండ రాదుటా? ఆయన చూస్తే అలా వున్నారు, నువ్వూ వెళ్ళిపోతావా?' అంది మీనాక్షి బేలగా, తమ్ముడితో.

'శలవులేద'ని చెప్పి ప్రయాణమయ్యాడు. ఇంకా శలవు అయిదు రోజులు వుంది.

బండి బందరువేపు పరిగెత్తింది.

